క్లుప్తంగా

రేపు జయరాం తండాలో అమ్మవారి పల్లకీసేవ

తాండూరు రూరల్: పెద్దేముల్ మండలం జయరాం తండాలో మంగళవారం జగదాం బదేవి అమ్మవారి పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రామ్‌శెట్టి చౌహాన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఆలయం చుట్టు అమ్మవారి పల్లకీసేవ అనంతరం కలశ ప్రతిష్ఠాపన ఉంటుందని పేర్కొన్నారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ పూజలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం

ధారూరు: ధారూరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ కాలనీలోని పోచమ్మ గుడివద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడిగా బి వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా జి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా రాంచంద్రయ్య, కోశాధికారిగా వెంకట్, జాయింట్ కార్యదర్శిగా యాదయ్య, సాంస్కృతిక కార్యదర్శి మహేశ్‌లను నియమించారు.

విద్యార్థుల శ్రమదానం


కంపచెట్లను తొలగిస్తున్న విద్యార్థులు

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని చిట్లపల్లిలో మూడు రోజులుగా కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం శ్రమదానం చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రధాన రహదారులకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం


జుంటుపల్లిలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

యాలాల: ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయమని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జుంటుపల్లి రామస్వామి ఆలయ ఆవరణలో తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్, వినాయక ఆస్పత్రి చైర్మన్ వర్యా విఠల్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. శ్రీరామ నవమి, బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు అనుగుణంగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మాలాశ్రీ, ఆకాంక్ష, శ్రీలత, సంతోష్ రాథోడ్, శ్రీకాంత్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

మాజీ సర్పంచ్ అనంతయ్య


చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ అనంతయ్య

దోమ: సీఎం సహాయనిధి పేదలకు వరమని మాజీ సర్పంచ్ అనంతయ్య పేర్కొన్నారు. ఆదివారం దోమ మండల పరిధిలోని బాస్‌పల్లి గ్రామంలో కుర్వ మహిపాల్ కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అతనికి మంజూరైన రూ.60 వేల చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పేదల ప్రభుత్వం అని అన్నారు. అనంతరం బాస్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. డీలర్ నరేందర్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, జి.కృష్ణ, ఎం.కృష్ణయ్య, వెంకట య్య, అశోక్, యాదగిరి, మొగులయ్య, రాములు, పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ

పూడూరు: పేదలకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయడం హర్షణీయమని డీసీసీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మంచన్‌పల్లి, అంగడిచిట్టంపల్లి, పూడూరు, మేడిపల్లికలాన్, మేడికొండ, కడుమూరు, మిట్టకంకల్‌ల్లో పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ వెంకటయ్య, డీలర్ నాగలక్ష్మి, నాయకులు కిష్టయ్య, జంగయ్య, మల్లేశం, హరికృష్ణ, రామాంజనేయులు, పాల్గొన్నారు.


అనంతగిరి: కల్యాణంలో పాల్గొన్న భక్తులు


తాండూరు రూరల్: నారాయణపూర్‌లో సీతారాముల కల్యాణంలో భక్తులు


కొడంగల్ రూరల్: రావులపల్లిలో..

వైభవంగా సీతారాముల కల్యాణం

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలువురు దంపతులు వధువు సీతమ్మ, వరుడు రామయ్య విగ్రహాలను అలంకరించి కల్యాణ వేడుకను నిర్వహించారు. కోలాటం, డప్పువాయిద్యాల నడుమ కనుల పండుగగా కల్యాణ ఘట్టం సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైలట్ రోహిత్ రెడ్డి, కొప్పుల మహేశ్‌రెడ్డి, ఆనంద్ పలు ఆలయాలను సందర్శించి సీతారాములను దర్శించుకున్నారు. అనంతరం కల్యాణం సందర్భంగా ఆలయ కమిటీలు భక్తులకు తీర్థ, ప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.


ధారూరు: కేరెళ్లిలో సీతారాముల విగ్రహాల ఊరేగింపు


దుద్యాల్: సీతారాముల కల్యాణ ఘట్టంలో తాళి చూపుతున్న పూజారి ప్రేమ్ శంకర్


దోమ: పూజలు చేస్తున్న సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి


తాండూరు టౌన్: ఉత్సవ మూర్తులకు హారతి ఇస్తున్న ఎమ్మెల్యే బీఎమ్మార్


తాండూరు: ఉత్తరాధి మఠంలో నిర్వహించిన కల్యాణంలో మాజీ చైర్‌పర్సన్ స్వప్న దంపతులు


యాలాల: కల్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చిన భక్తులు


పరిగి: మాదారంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు


కొడంగల్ : తాళి చూపుతున్న పురోహితుడు కిట్టుస్వామి


అనంతగిరి: గుట్ట శివారెడ్డిపేటలో కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తదితరులు


పూడూరు: దేవనోనిగూడ కల్యాణంలో పాల్గొన్న నాయకులు


తాండూరు టౌన్: సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తదితరులు


బొంరాస్‌పేట: కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి


ధారూరు: నాగసమందర్‌లో సీతారాముల కల్యాణం


దౌల్తాబాద్‌లో..


కుల్కచర్లలో..

ఆస్తి పన్ను చెల్లిస్తే 5శాతం రాయితీ

- ముందస్తు చెల్లింపుదారులకు వర్తింపు
- ఈ నెలాఖరు వరకు గడువు
- మున్సిపల్‌కు పెరగనున్న ఆదాయం

కొడంగల్: ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం 5శాతం సబ్సిడీ ప్రకటించింది. ఈ సబ్సిడీ 2025–26 సంవత్సరం చెల్లింపుదారులకు వర్తిస్తుంది. ఈ ఏడాది మార్చి వరకు పూర్తిగా పన్నులు చెల్లించిన వారు వచ్చే ఏడాది కోసం ముందస్తు పన్ను చెల్లించే వారికి ఊరట కలగనుంది. ఈ నెలాఖరు వరకు గడువును ప్రభుత్వం పెంచింది. దీంతో మున్సిపల్ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ముందస్తు ఆస్తి పన్ను చెల్లించే వారికి ప్రభుత్వం తాజాగా ఐదు శాతం రాయితీ ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

మున్సిపల్‌కు చేకూరనున్న ఆదాయం

మున్సిపల్ ఖజానాను పెంచుకోవడం కోసం పట్టణ ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం ఈ రాయితీని ప్రకటించింది. అన్ని మున్సిపాలిటీల్లో 5శాతం రాయితీని అమలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, వికారాబాద్, తాండూరు, పరిగి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీల్లో ఇప్పటికే సుమారుగా 80 శాతం పన్ను వసూలు అయినట్లు అధికారిక వర్గాల ద్వారా తెలుస్తోంది. మిగిలిన 20 శాతం పన్ను వసూలు చేయడంతో పాటు వచ్చే ఏడాదికి ముందస్తుగా పన్ను వసూలు చేస్తే ఇంటి యజమానులకు ఐదు శాతం రాయితీ వస్తుంది. మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్నారు.



కొడంగల్ మున్సిపల్ కార్యాలయం

కొడంగల్‌లో 83 శాతం..

కొడంగల్ మున్సిపల్ పరిధిలో 83 శాతం ఆస్తి పన్ను వసూలు అయినట్లు కమిషనర్ బలరాం నాయక్ తెలిపారు. మిగిలిన 17 శాతం వసూలు చేయడంతో పాటు ముందస్తు పన్ను వసూలు కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. వికారాబాద్ జిల్లాలో ఆస్తి పన్ను వసూలులో కొడంగల్ ముందు వరుసలో ఉందని తెలిపారు.

వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

బంట్వారం: కోట్‌పల్లి మండలంలోని ఎన్నారం గ్రామానికి చెందిన యువకులు కొంపల్లి సమీపంలోని వృద్ధాశ్రమంలో ఆదివారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు దైవ సమానులని వారిని వృద్ధాప్యంలో ప్రతీఒక్కరు బాగా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా సంపన్న కుటుంబాల పిల్లలు తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో చేరిస్తూ కుటుంబ సభ్యులకు దూరంగా ఉంచడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో అంజి, మక్సూద్, మహబూబ్, కాళిదాస్, రవి, ఆమోస్ పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి బీటీ రణదివే

సీపీఎం ఆధ్వర్యంలో వర్ధంతి

దుద్యాల్: కార్మికుల పక్షపాతి బీటీ రణదివే అని సీపీఎం, సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా దుద్యాల్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ 1925లో మార్క్సిస్టు పార్టీ సిద్ధాంతానికి ఆకర్షితులై ఆయన పార్టీలో చేరారన్నారు. అప్పటి నుంచి కార్మికుల కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. 1928 నుంచి క్రియా శీల రాజకీయాల్లో చేరి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసి జైలు జీవితం గడిపారన్నారు. రైల్వే కార్మికుల యూనియన్‌లో చేరి కార్మికుల కష్టాలను తెలుసుకుని యూనియన్‌ను మరింత పటిష్టంగా తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శ్రీనివాస్, అప్సర్, నర్సిములు, రాజు, పూజ, మమత తదితరులు పాల్గొన్నారు.


బీటీ రణదివే వర్ధంతిలో పాల్గొన్నా నాయకులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

అనంతగిరి: పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ అన్నారు. ఆదివారం వికారాబాద్‌లోని అస్సాం బేకరి ఎదుట ఆవిర్భావ ఉత్సవాల్లో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ దేశంలో ఒక బలీయమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు శివరాజు, పట్టణ పార్టీ అధ్యక్షురాలు యాస్కి శిరీష, జిల్లా నాయకులు పాండుగౌడ్, రాజేందర్‌రెడ్డి, సుచరితా రెడ్డి, నందు, శివరాజు, సాయిచరణ్‌రెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

తాండూరు టౌన్: ఆవిర్భావ దినోత్సవాన్ని తాండూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్‌చౌక్, శివాజీచౌక్, ఎంపీటీ హాల్, చీరల బజార్, మార్వాడీ బజార్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణముదిరాజ్, ఉపాధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షుడు మల్లేశం, భద్రేశ్వర్, లావణ్య, కృష్ణ, ప్రకాష్, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్ల: దేశం కోసం, ధర్మం కోసం పాటుపడేది బీజేపీయేనని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు, కేంద్ర టెలీకాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఘణపురం వెంకటయ్య పేర్కొన్నారు. కుల్కచర్లలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్యారెడ్డి, మండల అధ్యక్షుడు జి వెంకటయ్యముదిరాజ్, పాల్గొన్నారు.

దౌల్తాబాద్: మండలంలోని గోకఫసల్‌వాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అశోక్ పార్టీ జెండా ఆవిష్కరించారు. సతీష్, నర్సిములు. మోహన్‌రెడ్డి, మొగులప్ప, కృష్ణ, బుగ్గప్ప గోపాల్ సాయిలు పాల్గొన్నారు.

ధారూరు: మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద మండల అధ్యక్షుడు రాజునాయక్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకుడు పాండుగౌడ్, రాజేందర్‌గౌడ్, ఎం రమేశ్, దుబ్బ మల్లేశం, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాలాల: బీజేపీ ఆవిర్భావ వేడుకలు పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ జెండాను మండల అధ్యక్షుడు ఆకుల శివకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు సుదర్శన్, మాజీ సర్పంచ్ రవీందర్, మండల మాజీ అధ్యక్షుడు యాదగిరి, వెంకటయ్య, అశోక్, క్రిష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దోమ: కొత్తపల్లి గ్రామంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అనంతయ్య. తదితరులు పాల్గొన్నారు.

పూడూరు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీజేపీ పని చేస్తుందని సెన్సార్‌బోర్డు సభ్యుడు మల్లేషపటేల్ అన్నారు. పూడూరు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవేందర్, మండల ఉపాధ్యక్షుడు నర్సింలు, బుచ్చన్న, పాండు, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకు పోయి పార్టీని మరింత బలోపేతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రామేశ్వర్ రెడ్డి అన్నారు. పట్లూర్, మర్పల్లి పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించారు. నవీన్‌కుమార్ పాల్గొన్నారు.


అనంతగిరి: ఆవిర్భావ ఉత్సవాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, తదితరులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మర్పల్లి: మండల పరిధిలోని పట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985–86 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 29 సంవత్సరాల తరువాత పాఠశాలలో కలిసిన వారు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి బాగోగులు, కుటుంబ క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం అప్పటి గురువులు సర్దార్‌మియా, విశ్వనాథం, ప్రభాకర్, లాలయ్య, స్నేహలత, సురేష్‌లకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు. పూర్వ విద్యార్థులు రాజు, సునీల్, విశ్వనాథం, మదుస్వామి,ప్రేమ్ కుమార్, ప్రభు, నర్సింలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.